# <u>విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము</u>

**<u>పత్రికా ప్రకటన</u>** **తేది.22.07.2018.**

## <u>ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బందితో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్</u>

ది.21.07.2018వ తేదిన కమిషనర్ ఆఫ్ పోలీసు, విజయవాడ సిటి శ్రీ. సిహెచ్.డి.తిరుమలరావు ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ. కాంతి రాణా ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో మరియు ట్రాఫిక్ డి.సి.పి శ్రీ.టి.రామ ప్రసాద రావు గారి సారథ్యంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు ది.21.07.2018వ తేది రాత్రి 9.30 నుండి 11.30 గంటల వరకు విజయవాడ సిటీలోని 8 ముఖ్య కూడళ్ళనందు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలైన 1. ఘాట్ రోడ్ టోల్ గేటు 2.వై.వి.రావు ఎస్టేట్ 3.డి.సి.పి. బంగ్లా 4.నేతాజీ బ్రిడ్జి 5.పడవలరేవు 6.బుడమేరు సెంటర్ 7.ఎనికెపాడు 8.ఎన్.టి.ఆర్ సర్కిల్ వద్ద రాత్రి రాత్రి 9.30 నుండి 11.30 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బంది వాహనదరులపై స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మధ్యం సేవించి వాహనాలను నడుపుతున్నదున వాహనాలను ఆపిన 126 మోటార్ సైకిళ్ళు-19 ఆటోలు-17 కార్లు-6 లారీలు-1 ట్రాక్టర్-1 ఎఇచేర్ వ్యాను మొత్తం 170 వాహనాలను సీజ్ చేయటం జరిగింది. ఇందులో భాగంగా మధ్యం సేవించి వాహనాలను నడుపుతున్నదున వాహనాలను సీజ్ చేసి, వాహనాలను నడుపుతున్న వారి పైన చట్టప్రకారం చర్య తీసుకోవటం జరుగుతుంది. అదే విధంగా మధ్యం త్రాగి వాహనం నడిపిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ ను రద్దు చేయు నిమిత్తం ఆర్.టి.ఏ అధికారులకు సిఫారస్సు చేయటం జరుగుతుంది. 2018 వ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 3,677 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా, మధ్యం సేవించి వాహనములను నడుపుతున్న చాలా మందికి కోర్ట్ జైలు శిక్షా విధించటం జరిగింది మరియు మధ్యం సేవించి వాహనములను నడుపుతూ పట్టుబడిన వారి వద్ద నుండి రు. 39,50,500/-లను జరిమానా విధించటం జరిగింది. ఇప్పటివరకు మధ్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన 2066 మంది యొక్క డ్రైవింగ్ లైసెన్స్ ను మరియు 217 మంది యొక్క ఆటో పెర్మిట్లను రద్దు చేయమని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ విజయవాడ వారికి సిఫారస్సు చేయటమైనది. కావున మధ్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడుట వలన వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుంది దీని వలన జీవనోపాదిని కోల్పోయిన వారు అవుతారు. కావున మధ్యం సేవించి వాహనములను నడుపరాదు.

ఈ కార్యక్రమంలో మధ్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన 170 మందికి ఈ రోజు ది.22.07.2018 వ తేది మధ్యాహ్నం 2.00 నుండి 4.00 గంటల వరకు విజయవాడ సిటి బందర్ రోడ్ లోని కే.యస్.వ్యాస్ కాంప్లెక్స్లో ట్రాఫిక్ డి.సి.పి శ్రీ. టి. రామ ప్రసాద రావు గారు, సీనియర్ ప్రొఫెసర్ శ్రీ. కైలాశ్వరరావు గారు, సీనియర్ ప్రొఫెసర్ శ్రీ. వెలగా జోషి గారు మరియు రోటరీ క్లబ్ ( ట్రాఫిక్ వార్డెన్) శ్రీ. టోబె జార్జ్, ట్రాఫిక్ ఎ.సి.పి శ్రీ. డి. శ్రావణ్ కుమార్ గార్ల ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది.

విజయవాడ సిటీలో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించబడతాయి అని తెలిపారు. వాహనాల తనిఖీల సమయంలో పోలీసులు వాహనములను ఆపినప్పుడు అక్కడ నుండి తప్పించుకొనే ప్రయత్నంలో వాహనాలు ఆపకుండా అతివేగంతో వాహనములను నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. ప్రజలు పోలీస్ వారికి వాహన తనిఖీ సమయం లో సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తు న్నాము

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.సి.పి శ్రీ. టి. రామ ప్రసాద రావు గారు, ఏ.డి.సి.పి శ్రీ. నాగరాజు గారు, ఏ.సి.పి లు శ్రీ. మురళి కృష్ణ గారు, శ్రీ. శ్రావణ్ కుమార్ గారు, శ్రీ. రమేష్ గారు ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ ఇన్ స్పెక్టర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొ న్నారు

--X--